విద్యార్థికి అభినందన

మలక్‌పేట: ఐఐటీ ఢిల్లీ యూనివర్సిటీలో సీటు సాధించిన మూసారంబాగ్ శాలివాహననగర్‌కు చెందిన కలకోట్ల చరణ్‌నుమాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్టిపాక ప్రభాకర్‌మాదిగ, కే.రమేష్‌మాదిగ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి చెందిన చరణ్ ఉన్నత విద్య పూర్తయ్యే వరకు తమ సహకారం ఉంటుందన్నారు. బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

వరదనీటి కాలువ పనుల్లో వేగం పెంచాలి

హస్తినాపురం: డివిజన్ పరిధిలో కొనసాగుతున్న వరదనీటి కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. డివిజన్ పరిధి వందనపురికాలనీ నుంచి కేకే గార్డెన్స్ మీదుగా బైరామల్‌గూడ చెరువు వరకు కొనసాగుతున్న వరదనీటి కాలువ పనులను సోమవారం ఆమె స్టాటజిక్ నాలా డెవలప్‌మెంట్ అధికారి ఏఈ రోహిణి, చీఫ్ ఇంజినీర్ కోటేశ్వరరావులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఆయా ప్రాంతాల్లో కొనసాగుతున్న పనుల్లో స్థానికులు భాగస్వాములవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ అనురాధ, ఇంజినీరింగ్ అధికారులు కార్తిక్, మల్లికార్జున్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

బాలుడి అదృశ్యం

చైతన్యపురి: ఓ విద్యార్థి అదృశ్యమైన ఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. చైతన్యపురిలో నివసించే పెంటమల్ల యాదగిరి కుమారుడు సాయినిశాంత్ (14) స్థానిక ఓ ప్రైవేటు పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 1న ఇంటికి ఆలస్యంగా రావడంతో నిశాంత్‌ను తండ్రి మందలించాడు. దీంతో మరుసటి రోజు ఉదయం అమ్మమ్మ ఇంటికి వెళ్లి వస్తానని సోదరుడు సృజన్‌కు చెప్పి వెళ్లి ఎంతకీ రాకపోవడంతో మంగళవారం కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.


చదువుల భారం!

దడపుట్టిస్తున్న ప్రైవేటు పాఠశాలల ఫీజులు

ఆందోళనకు గురవుతున్న తల్లిదండ్రులు

నియంత్రించాలని వేడుకోలు





దిల్‌సుఖ్‌నగర్: విద్యా సంవత్సరం ప్రారంభం అవ్వగానే కార్పొరేటర్ పాఠశాలల నుంచి విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ వస్తున్నాయి. ముందస్తుగా 50 శాతం ఫీజులు చెల్లించాలని పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ తీసుకెళ్లాలని ఇత్తిడి చేస్తున్నారు. ఇంకా తరగతులు ప్రారంభం కాలేదు ఈ ఫీజుల మోతతో సతమతమవుతున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు సతమతమవుతున్నారు. మలక్‌పేట్‌ల పరిధిలోని ప్రైవేటు పాఠశాలల్లో 20 శాతం పెరిగిన ఫీజులతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కార్పొరేట్ పేరుతో ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం పెరుగుతున్న ఫీజులతో అప్పుల పాలవుతున్నామని పలువురు వాపోయారు.

పుస్తకాల పేర్లతో దోపిడీ

విద్యాసంవత్సరం ప్రారంభమైందంటే చాలు మొదటి రెండుమూడు నెలల వరకు మధ్యతరగతి కుటుంబాలకు ఫీజులు, పుస్తకాలు, యునిఫాం, ఇతర స్టడీ మెటీరియల్ ఇలా అన్ని కలుపుకుని బోలెడంతా డబ్బు ఖర్చవుతోంది. వారి సంపాదన సరిపోకున్నా అప్పులు తెచ్చి చదువులు కొనసాగిస్తున్నారు. ఒకేసారి పెద్ద మొత్తంలో అప్పులు చేయాల్సి వస్తోంది. సామాన్యుడికి విద్య ఓ కలగా మారిపోతుందని వాపోతున్నారు.

ప్రత్యేక చట్టాలు అమలు చేయాలి..

విద్యా రంగంలో కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల ఆధిపత్యం కొనసాగుతుంది. ప్రభుత్వాలు సైతం వారి ఎదుట మోకరిల్లుతున్నాయి. కేజీ నుంచి పీజీ దాకా లక్షల్లో ఫీజుల మోత మోగిస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలపై విద్యాశాఖ పర్యవేక్షణ కరువైందని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేసే విధంగా ప్రత్యేక చట్టాలు తేవాలని కోరుతున్నారు. ఎల్‌కేజీ విద్యార్థులకు కూడా కేజీల కొద్ది బ్యాగుల బరువు ఉంటుందని తల్లిదండ్రులు వాపోతున్నారు. అన్ని పాఠశాలలకు ఒకే ఫీజు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి

సైదాబాద్: ఐఎస్‌సదన్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి అన్నారు. వైశాలినగర్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను సోమవారం ఆమె కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఐఎస్‌సదన్‌లోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడానికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. డివిజన్‌లో ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టగోపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సత్యనారయణ రెడ్డి, తిరుమల్‌రెడ్డి, అచ్యుతారెడ్డి పాల్గొన్నారు.


రహదారి పనులు ప్రారంభించిన కార్పొరేటర్ శ్వేతామధుకర్‌రెడ్డి

వర్షాలకు ముందే పనులు పూర్తి చేయాలి

చైతన్యపురి: డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను వర్షాకాలం ప్రారంభం కాక ముందే పూర్తి చేయాలని చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా సూచించారు. సాయినగర్‌లో సీసీ రోడ్డు పనులు, విద్యుత్‌నగర్ కాలనీలో వాటర్‌లైన్, నూతన రోడ్డు పనులను సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కాలనీలవాసులకు ఇబ్బందులు కలగకుండా రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు. ఫణిగిరి కాలనీ రోడ్ నంబర్-40లో డ్రైనేజీ పొంగి ఇళ్లల్లోకి వస్తున్నట్లు కాలనీవాసుల ఫిర్యాదు మేరకు అక్కడకు వెళ్లి సమస్యను పరిశీలించారు. కార్పొరేటర్ వెంట వాటర్‌వర్క్స్ ఇన్‌చార్జి సురేందర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రత్నసాయి, గల్ఫర్ ఇన్‌చార్జి శ్రీకాంత్, కాలనీవాసులు రామాచారి, శ్రీనివాసచారి, లక్ష్మి విజయ్, నాయకులు నవీన్‌యాదవ్, వినోద్‌యాదవ్ ఉన్నారు.


డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న రంగా నర్సింహాగుప్తా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్: చెట్లకొమ్మల తొలగింపు, విద్యుత్ మరమ్మతుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆస్మాన్‌గఢ్ డీఈ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.

ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు..

అజంపురా చమన్, సహిఫా మజీద్, అజంపురా పోస్ట్ ఆఫీస్ లైన్, అజంపురా కాంటా, సీ క్లాస్, ఆస్మాన్‌ఘడ్, సంజయ్‌గాంధీ నగర్, మాధవ నగర్, బిలాల్ మజీద్, సపోటాబాగ్, ఎల్‌ఐసీ కాలనీ, బాకర్‌బాగ్, గురుదాస్, సలీం నగర్, రామారావ్ కంపెనీ, సలీంనగర్ మిల్క్ బూత్ డౌన్, గణేష్ టెంపుల్, మలక్‌పేట గంజ్, ప్రేమ్‌లత కాలనీ, అజీజ్‌పాషా. గంజ్ బీఎస్ఎన్ఎల్ ఆఫీస్, ఆపోజిట్ టు చర్మాస్ లైన్ పరిసర ప్రాంతాలు.

మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు..

ఎంఎంహెచ్ హాస్పిటల్, తిరుమల లైన్, డే బ్రేక్ బ్యాక్‌సైడ్, ఎల్‌ఐసీ కాలనీ, వాటర్‌ట్యాంక్, పూసలబస్తీ, సలీంనగర్ మిల్క్ బూత్, రేస్‌కోర్స్, మజీద్, సిరిపురం కాలనీ, డెక్కన్ టవర్స్, రిలయన్స్ ట్రెండ్ మెయిన్‌రోడ్, పోస్ట్ ఆఫీస్, జాస్మిన్ హోటల్, కేజీహెచ్ హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

నేడు మొక్కలు నాటే కార్యక్రమం

చాదర్‌ఘాట్: ఓల్డ్‌మలక్‌పేట డివిజన్ బధిరులు ఆశ్రమ పాఠశాలలో నేడు (మంగళవారం)మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్కిల్-6 హార్టీకల్చర్ అధికారి శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జయంత్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొంటారన్నారు.

19న మందకృష్ణకు సన్మానం

చాదర్‌ఘాట్: ఈ నెల 19న పద్మశ్రీ అవార్డు అందుకున్న మంద కృష్ణ మాదిగకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అందె రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ హాల్లో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉభయ తెలుగు రాష్ట్ర కమిటీలు, కోర్ కమిటీ, జాతీయ కమిటీల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

దొంగల ముఠా రిమాండ్

హస్తినాపురం: దొంగతనాలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్న ముగ్గురు దొంగలను రిమాండ్‌కు తరలించిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం..నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ గ్రామం రామ్‌నాయయక్ తండాకు చెందిన మండ్ల శివ(32) కర్మన్‌ఘాట్‌లోని కాకతీయ స్కూల్ దగ్గర ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటూ లేబర్‌గా పనిచేస్తున్నాడు. సైదాబాద్‌కు చెందిన ఉదావత్ బాషా(33) డెకరేషన్ పనిచేస్తున్నాడు. సైదాబాద్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి కాలనీకి చెందిన గోగుల విజయ్ (28) ప్రైవేటు ఉద్యోగిగా పని చేస్తున్నాడు. ముగ్గురు ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ నెల 9న రాత్రి గంప అనురాధ ఇంట్లో దొంగతనం జరిగినట్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు శివ, ఉదావత్ బాషా, గోగుల విజయ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి 14 తులాల బంగారం, 24 తులాల వెండి వస్తువులను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

'కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయి'


మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎల్‌బీనగర్: డివిజన్‌లో జరిగే అభివృద్ధి పనులు ఓ పండుగలా జరగాలి.. కాలనీవాసులను భయభ్రాంతులకు గురిచేసి దొంగచాటుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయటం నీకే చెల్లిందని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డిపై మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం పార్టీ నేతలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో కార్పొరేటర్‌కు సమాచారం అందించి ఆహ్వానించిన కూడా హాజరవ్వకుండా రాజకీయం చేసి ప్రొటోకాల్‌పై రాద్ధాంతం చేశాడని, నేడు ఎమ్మెల్యే, ఎంపీలకు సమాచారం ఇవ్వకుండనే ప్రొటోకాల్‌ను విస్మరించి టెంకాయలు కొట్టి అభివృద్ధి పనులు ప్రారంభించడం సిగ్గుచేటన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటయ్యాయని, కాంగ్రెస్ నేత మధుయాష్కిగౌడ్ ఆదేశాలతో బీజేపీ కార్పొరేటర్లు పనిచేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో జక్కిడి మల్లారెడ్డి, నర్రి వెంకన్న, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్‌రెడ్డి, నర్రి అంజయ్య, చంద్రమోహన్ పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఏడు ఫిర్యాదులు

ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ జోన్ పరిధిలోని ఐదు సర్కిళ్లు, జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఏడు ఫిర్యాదులు వచ్చాయి. కాప్రా సర్కిల్ పరిధిలో టౌన్‌ప్లానింగ్‌పై-2, విద్యుత్ దీపాలపై-1, ఉప్పల్ సర్కిల్ పరిధిలోని టౌన్‌ప్లానింగ్‌పై-2, హయత్‌నగర్ సర్కిల్‌లో యూసీడీపై-2, ఎల్‌బీనగర్, సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయం, ఎల్‌బీనగర్ జోనల్ కార్యాలయంలో ఒక్క ఫిర్యాదు కూడా రాలేదని అధికారులు పేర్కొన్నారు.

డ్రైనేజీ సమస్యలు రానివ్వొద్దు

నాగోలు: కాలనీవాసులకు డ్రైనేజీ సమస్యలు రానివ్వొద్దని కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ జలమండలి అధికారులకు సూచించారు. స్నేహపురి, న్యూనాగోల్‌కాలనీ, సీనియర్ సిటిజన్ భవన్ రోడ్డులో డ్రైనేజీ పొంగి మురుగు రోడ్డుపై పారుతున్నట్లు ఫిర్యాదు అందుకున్న కార్పొరేటర్ సోమవారం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. గత నాలుగు రోజులుగా ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోతుందని ఈ సందర్భంగా స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.

ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యం


నియామక పత్రాలను అందజేస్తున్న అజయ్ కార్తీక్

చంపాపేట: రాష్ట్రంలో ప్రైవేట్ విద్యా సంస్థల్లో విధులు నిర్వర్తిస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమమే రాష్ట్ర ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షుడు అజయ్ కార్తీక్ అన్నాడు. సోమవారం చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని ఎస్ఆర్‌డీజీ పాఠశాలలో ఏర్పాటు చేసిన సంఘం సభ్యుల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా సభ్యులు రంగారెడ్డి జిల్లా కార్యవర్గ అధ్యక్షుడిగా వరకాల సురేష్, ప్రధాన కార్యదర్శిగా మెడపు మనీషా, సభ్యులుగా రామకృష్ణ, గణేష్‌రావు, పల్లవి, దశరథ, సరసయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అజయ్ కార్తీక్, రాష్ట్ర కార్యదర్శి పుల్లారెడ్డి చేతుల మీదుగా వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సమాద్, మోయిజ్, నిజామొద్దీన్, రమేష్, పవన్‌కళ్యాణ్, వెంకటరెడ్డి, అనిత, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

వనస్థలిపురం: పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ద్వారకామయినగర్‌లో సోమవారం నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా స్వచ్ఛ ఆటోలలో మాత్రమే వేయాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిలువకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డీఈ నీలిమ, ఏఈ హేము నాయక్, శానిటేషన్ సూపర్‌వైజర్ చంద్రశేఖర్, జవాన్ రాజు, కాలనీ అధ్యక్షుడు ప్రభులింగం, ప్రవీణ్, సురేందర్, నాగేశ్వర్‌రావు, రమణ, ఉమా పాల్గొన్నారు.

ఆలయాల వద్ద అభివృద్ధి పనులు చేపట్టాలి



జెడ్సీకి వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ అరుణ

సైదాబాద్: బోనాల మహోత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో సైదాబాద్ డివిజన్ పరిధిలోని అమ్మవారి దేవాలయాల వద్ద అభివృద్ధి పనులు చేపట్టాలని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్ రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం ఆమె జోనల్ కమిషనర్ వెంకన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సైదాబాద్‌లోని పలు దేవాలయాల వద్ద రహదారులకు ప్యాచ్ వర్క్‌లు పూర్తి చేయాలని కోరారు. ఆలయాల సమీపంలోని వీధి దీపాల మెరుగైన నిర్వహణకు సిబ్బందికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అదే విధంగా కరణ్‌బాగ్ కాలనీలో ఓపెన్ జిమ్, భూలక్ష్మీనగర్ హరిజనబస్తీలలో మోడల్ జిమ్‌లు ఏర్పాటు చేయాలని వినతిలో కోరగా జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని ఆమె పేర్కొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

దిల్‌సుఖ్‌నగర్: తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం పిలుపు మేరకు ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేసి ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఉద్యమ కారులను గుర్తింపు కోసం కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యం, రంగారెడ్డి, నిరంజన్, రవి, వినీల్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ఇద్దరు కూతుళ్లతో తల్లి అదృశ్యం

హయత్‌నగర్: ఇద్దరు కూతుళ్లతో ఓ గృహిణి అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పెద్ద అంబర్‌పేట్ సాయినగర్ కాలనీలో నివాసముండే తుమ్మలపల్లి రవిందర్‌రెడ్డి లారీ డ్రైవర్. భార్య మానస కూతుళ్లు సుశ్రుత(18), తేజస్వీ(16) ఉన్నారు. నెల రోజుల క్రితం రవిందర్‌రెడ్డి పనిమీద సూర్యాపేట్ జిల్లా తిరుమలగిరికి వెళ్లాడు. 10 రోజుల తర్వాత ఇంటికి ఫోన్ చేసిన ఆయన వేసవి సెలవులు కావడంతో పిల్లలను తీసుకుని సొంత గ్రామం నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం రేవల్లికి వెళ్లాలని భార్యకు చెప్పగా ఆమె నిరాకరించింది. ఈ నెల 11న తాను ఇంటికి వస్తున్నానని ఫోన్‌చేసి చెప్పాడు. అదే రోజు మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూడగా తాళం వేసి ఉంది. ఇంటి యజమానితో ఆరా తీయగా బట్టలు సర్దుకుని వెళ్ళిపోయారని చెప్పడంతో రవీందర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

శుభాకాంక్షలు



సాక్షి,సిటీ బ్యూరో: రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, క్రీడలు యువజన సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వాకిటి శ్రీహరిని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డా.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో శ్రీహరి, నరేందర్, శివాజీ పాల్గొన్నారు

'నీట్' ఫలితాల్లో అపోలో అకాడమీ సత్తా



చైతన్యపురి: దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ ఫలితాల్లో తమ విద్యార్థులు సత్తా చాటారని దిల్‌సుఖ్‌నగర్‌లోని అపోలో మెడికల్ అకాడమీ చైర్మన్ పోసిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 600 మంది పరీక్షకు హాజరు కాగా 412 మంది మెడికల్ సీట్లు సాధించారని 720 మార్కులకు 658 మార్కులు సాధించి సాయిశ్రీ టాప్ ర్యాంకుల్లో నిలిచిందన్నారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అల్వాల మధుసూధన్, ఆధ్యాపక బృందం శ్రీధర్, గోవర్ధన్‌రెడ్డి కేవిఆర్, రాజు, సునీల్ పాల్గొన్నారు.